పిచ్చి కుక్కల దాడిలో ఏడుగురికి గాయాలు

-భయాందోళనలో మంబాపూర్ గ్రామస్థులు

పెద్దేముల్, మే 20, ప్రభాతవార్త: పిచ్చి కుక్కలు దాడి చేయడంతో నలుగురికి తీవ్రగాయాలు కాగా ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తు కనిపించిన వారిపై దాడి చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. శుక్రవారం మంబాపూర్ గ్రామానికి చెందిన సాయిని శారదమ్మ, ఎంగురు శ్రీనివాస్, గిడ్డ రోజమ్మ, హన్మగల్ల అఖిల్,గిడ్డ గాలెమ్మ, హన్మగల్ల అరవింద్ తదితరులపై దాడిచేయడంతో గాయాలపాలయ్యారు. గాయాల పాలైన భాధితులను ఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స చేయించారు.కొందరికి తీవ్రగాయాలు కావడంతో హైద్రాబాద్‌లోని ఆసుపత్రులకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. గ్రామంలో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తు కనిపించిన వారిపై దాడి చేయడాన్ని ఆనోటా ఈనోటా పాకడంతో గ్రామస్థులు భయాంధోళనలకు గురవుతున్నారు. పోలాల పనులకు, ఉపాధి పనులకు వెళ్ళాలన్న గ్రామస్థులు భయంతో వెనుకంజ వేస్తున్నారు. పిచ్చి కుక్కలను అరికట్టెందుకు సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సబితారెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుకువెళ్తున్నారని మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు.శనివారం వికారాబాద్ నియోజకవర్గంలో సుమారు 10కోట్ల రూపాయల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చూట్టారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌తో కలిసి మర్పిల్లి మండల కేంద్రంలో గ్రంథాలయం నూతన భవనం,కల్కోడలో విద్యుత్ సబ్ స్టేషన్,నూతన మండల పరిషత్ కార్యాలయాలను మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సభలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుందని దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.రాష్ట్రం వస్తే చీకటి అవుతుందనే మాటల నుండి నేడు వెలుగులు చిమ్ముతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.వికారాబాద్ జిల్లా అంటే ముఖ్యమంత్రికి ప్రత్యేక అభిమానమని ప్రతి సమావేశంలో ప్రస్తావన తీసుకువస్తార న్నారు.తాండూరు కంది పప్పుకు పేటెంట్‌తో పాటు దాని ప్రాముఖ్యత గురించి అనేక సమావేశాల్లో ప్రస్తావించారని అన్నారు.మండల తహసీల్దార్ కార్యాలయం,బస్ స్టాండ్ నిర్మాణానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు.ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రం సాధించటానికి ఎంత తపన పడ్డారో,నేడు అభివృద్ధి కోసం కూడా అంతకన్నా ఎక్కువే శ్రమిస్తున్నారన్నారు.తెలంగాణ పథకాలు దేశంలో మరెక్కడా లేవని రైతబంధు,రైతు బీమా,కళ్యాణ లక్ష్మి,షాదిముబారాక్ ,పెన్షన్లు ,మిషన్ భగిరథ,మిషన్ కాకతీయ లాంటి పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలోనే అమలులో ఉన్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆంజనేయస్వామి గుడి లేని ఊరు లేనట్లు ప్రభుత్వ పథకం అందని ఇళ్లు లేదని అన్నారు.రాష్ట్రంలో 1100 గురుకుల పాఠశాలలు స్థాపించి విద్యాభివృది ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మర్పిల్లి వడగండ్ల వాన గురించి ముఖ్యమంత్రి కెసిఆర్ అర్ధరాత్రి వాకబు చేశారని ఢిల్లీలో ఉన్న తనను రైతుల బాధ తెలుసుకోవడానికి ఉదయమే వ్యవసాయ శాఖ మంత్రితో కలిసి మర్పిల్లి వెళ్లాలని ఆదేశించారని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక రైతు కాబట్టి వారి గురుంచి తప

న పడుతున్నారు.రైతు యాచించే వారుగా కాకుండా శాశించే వారిగా ఉండాలని రైతుబంధు,ఇతర నష్టపరిహారం నేరుగా వారి అకౌంట్లలో వేస్తున్నారు.నూతన సెక్రటేరియట్‌లో మొదటి మీటింగ్ పాలమూరు రంగారెడ్డిపైనే నిర్వహించి ఈ ప్రాజెక్ట్ ప్రాధాన్యతను చాటారు. ముఖ్యమంత్రి కెసిఆర్ వల్లే కళాశ్వరం సాధ్యమైందని మూడెళ్లలో నిర్మించి రికార్డు సృష్టించారన్నారు.మనుగడ లేక నిరాదరణకు గురవుతున్న కుల వృత్తుల వారి గురించి ఆలోచించ,వెనుకబడ్డ కులాలు వారికి అండగా ఉండటానికి ఒక లక్ష రూపాయలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయించారన్నారు.జూన్ 2వ తేది నుండి 23వ తేది వరకు 21 రోజుల పాటు ఘనంగా రాష్ట్రం ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశించారు.పల్లె పల్లెనా పండుగలా ఏర్పాట్లు గ్రామ గ్రామాన సభలు పల్లె ప్రగతి నివేదికలు ప్రగతి ఫలాలు ప్రజలకు తెలిసేలా ..ర్యాలీలు, మానవహరాలు ఒక్కో పథకం గురుంచి ఒక రోజు గ్రామస్థాయి ప్రచారం చేయాలని అన్నారు.మంత్రి కెటిఆర్ చొరవతో రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ మోమిన్ పేట్ మండలంలో ఒక కంపెనీ తీసుకువస్తున్నారని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ...కెసిఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు,నిధులపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలో భూగర్భ జలాలు బాగా పెరిగాయన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ నారాయణ రెడ్డి,బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, జడ్పివైస్ చైర్మన్ విజయ్ కుమార్,ఎంపిపి లలిత రమేష్,జడ్పిటిసి మధుకర్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,జిల్లా రైతుబంధు అధ్యక్షుడు రాంరెడ్డి,సీనియర్ నాయకులు ప్రభాకర్ గుప్తా, అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని సక్రమంగా చేపట్టాలి

-జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

బండమాదారంలో పర్యటించిన అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య

**మేడ్చల్, మే 20. ప్రభాతవార్త ఃఃః

ఎస్ఆర్ ఇంటర్నేషనల్ విశ్వవిద్యాలయం అమెరికాలోని మిస్సోరీ విశ్వవిద్యాలయాల మధ్య ఒప్పందం

ఎస్ఆర్ ఇంటర్నేషనల్ అమెరికాలోని మిస్సోరీ విశ్వవిద్యాలయాల మధ్య ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ప్రతినిధులు

కీసర,మే20,ప్రభాతవార్తః
మండలంలోని రాంపల్లిదాయర ఎస్ఆర్ ఇంటర్నేషనల్ విశ్వవిద్యాలయం అమెరికాలోని మిస్సోరీ విశ్వవిద్యాలయాల మధ్య శనివారం ఒప్పందం కుదుర్చుకుని పరస్పర ఒప్పందాలపై విశ్వవిద్యాలయ ప్రతినిధులు సంతకాలు చేసుకుని ఒకరికొకరు పత్రాలు మార్చుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఆర్ విశ్వవిద్యాలయం,అమెరికా మిస్సోరీ విశ్వవిద్యాలయం ప్రతినిధులు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నూతన విద్యా అభివృద్ధి కోసం అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయంలో హనుమకొండ జిల్లాలోని ఎస్ఆర్ విశ్వవిద్యాలయం మద్య పరస్పర ఒప్పందం కుదిరిందని తెలిపారు.శాస్త్ర సాంకేతిక విద్యతో పాటు నూతన ఆవిష్కరణకు ఊతమిచ్చేందుకు అధునాతన విద్యా అవకాశాలను పెంపొందించుకునేందుకు,అంతర్జాతీయ ఇంజనీరింగ్ ప్రోగ్రాం సంబంధిత పలు అంశాలపై అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయమైన యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ మిస్సోరీ,ఎస్ఆర్ విశ్వవిద్యాలయ ప్రతినిధులు ఒప్పందాలపై సంతకాలు చేసుకున్నామని తెలిపారు.రాంపల్లిదాయర ఎస్ఆర్ వివిటి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇరు విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ మిస్సోరీ ప్రెసిడెంట్ డాక్టర్ రోజర్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా ఎస్ఆర్ విశ్వవిద్యాలయంలో మూడు సంవత్సరాలు యూఎస్‌లోని సెంట్రల్ మిస్సోరీలో ఒక సంవత్సరం చదవడం ద్వారా బీఎస్ డిగ్రీ పొందే విధంగా మరియు మరో సంవత్సరం చదవడం ద్వారా ఎంఎస్ డిగ్రీ పొందే విధంగా ఒప్పందాలు కుదిరాయని తెలిపారు.అనంతరం ఎస్ఆర్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ దాన్నర్ మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ విద్యా ప్రమాణాలు శాస్త్ర సాంకేతికత నవీన ఆవిష్కరణలు చేపట్టేందుకు అనేక జాతీయ అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు చేసుకోవడంలో భాగంగా యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ మిస్సోరీతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఈ ఒప్పందం ద్వారా తక్కువ ఖర్చుతోనే అంతర్జాతీయ డిగ్రీ పొందే అవకాశం మన విద్యార్థులకు లభించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ మిస్సోరీ ప్రతినిధులు సిల్ బ్రిడ్గం, ప్రొవెస్ట్ అండ్ వైస్ ప్రెసిడెంట్ ఫర్ అకాడమిక్ అఫైర్స్ జెప్పా రోబోటిస్తన్,బీన్ కాలేజీ ఆఫ్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫిల్ హుల్,డైరెక్టర్ ఇంటర్నేషనల్ స్టూడెంట్ సర్వీసెస్ మహమ్మద్ యూసఫ్.గ్రాడ్యూయేట్ కోఆర్డినేటర్ కంప్యూటర్ సైన్స్ అండ్ సైటర్ సెక్యూరిటీ,ఎస్ఆర్ విశ్వవిద్యాలయం నుండి మహేష్,డీసీ స్టూడెంట్స్ వెల్ఫేర్,అర్చనరెడ్డి,డీన్ అకాడమిక్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్ పై వెళుతున్న బ్యాంక్ మేనేజర్‌కు ఘనంగా వీడ్కోలు

బదిలీపై వెళుతున్న బ్యాంక్ మేనేజర్ నర్సింహ్మను సన్మానిస్తున్న రైతులు

షాద్‌నగర్, మే 20, (ప్రభాతవార్త) :
పల్లె ప్రాంతాల్లోని రైతులకు విశేష సేవలు అందించి ప్రమోషన్‌పై వెళుతున్న కెనరా బ్యాంక్ మేనేజర్‌కు రాష్ట్ర కార్మిక నాయకుడు కృష్ణాజీ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామంలోని కెనరా బ్యాంకులో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న నర్సింహ్మ శనివారం ప్రమోషన్ పై హైదరాబాద్‌లోని నారాయణగూడ బ్రాంచ్‌కు బదిలీ కావడంతో స్థానిక రైతులు బ్యాంక్ మేనేజర్‌ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా రాష్ట్ర కార్మిక నాయకుడు కృష్ణాజీ బ్యాంక్ మేనేజర్ నర్సింహ్మను పూలమాల,శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక నాయకుడు కృష్ణాజీ మాట్లాడుతూ... కెనరా బ్యాంక్ చించోడ్ బ్రాంచ్ నందు పనిచేసిన బ్యాంక్ మేనేజర్ నర్సింహ్మ విశేష సేవలు అందించారని, గ్రామీణ ప్రాంత రైతులకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా పనిచేసి తన మంచి మనస్సును చాటుకున్నారని అన్నారు. తమ కోసం గత కొంత కాలంగా చించోడ్ బ్యాంక్ మేనేజర్‌గా సేవలందించి నేడు రిజియన్ బ్యాంక్ మేనేజర్‌గా పదోన్నతిపై వెలుతుండటం చాలా సంతోషంగా ఉందని పలువురు రైతులు కొనియాడారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ నర్సింహ్మ మాట్లాడుతూ... చించోడ్ గ్రామ పరిధిలోని బ్యాంక్ ఖాతాదారులు నిరంతరం అధికారులకు సహకారించారని, ఇలాంటి ఖాతాదారులను, రైతులను వదిలి వెళ్లేలాంటే బాధగా ఉందని బాధను వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇక్కడి సిబ్బంది తనకు అన్నివేళాల అందుబాటులో ఉండి తనతో పాటు బ్యాంకు అభివృద్ధికి కృషి చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో చించోడ్ గ్రామ సర్పంచి బాలమణిదమోదర్, ఉప సర్పంచి రాకల శ్రీను, డీలర్ లక్ష్మయ్య, మాజీ డీపూయటీ సర్పంచి కటికే రాజు, రైతులు సీహెచ్ దేవయ్య, గోపాల్‌నాయక్, సర్ధార్, లింగం, బాబు, పాశం చందు గోపాల్ గుప్త, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

యాచారం, మే 20 ప్రభాతవార్త
మండల కేంద్రమైన యాచారం ఇండస్ట్రియల్ 11 కెవి ఫీడర్, యాచారం టౌన్ 11 కెవి ఫీడర్‌ల పరిధిలో మరమ్మత్తులు, చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమాలు చేపడుతున్నందున నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సందీప్ తెలిపారు. యాచారం ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో ఉన్న నక్కగుట్ట తండా, రైస్ మిల్లులు, ఫౌల్ట్రీ ఫామ్స్, యాచారం, మొగుళ్లవంపు, గండ్లగూడ గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లనున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విషయాన్ని గుర్తించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

డిసిసి అధ్యక్షుడి చల్లా నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు

యాచారం, మే 20 ప్రభాతవార్త
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చల్లా నర్సింహారెడ్డి రెండవసారి నియమితులైన సందర్భంగా శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నర్సింహ, జిల్లా నాయకులు వరికుప్పల యాదగిరిలు మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతూ కర్ణాటక రాష్ట్ర తరహాలో ముందుకు సాగుతుందన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం కావాలని కోరుకుంటూ జిల్లా లోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో విజయధంకా మోగించాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చేపట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి నాయకులు రాణిభాయ్, కావాలి బాలయ్య, కుర్మిద్ద నాయకులు నీలం వెంకటేష్, అధ్యక్షులు పంది అంజి, యూత్ కాంగ్రెస్ నాయకులు గోపాలి, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలేఖరులతో మాట్లాడుతున్న బిజెపి నాయకుల దృశ్యం

పాతపద్ధతిలోనే ఇంటి పన్నులు వసూలు చేయాలి

-విలేఖరులతో బిజెపి నాయకుల డిమాండ్

రామచంద్రాపురం, మే 20, ప్రభాతవార్త: మండలంలోని తెల్లాపూర్ మున్సిపల్ అధికారులు పాత పద్ధతిలోనే ఇంటి పన్నులు వసూలు చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు గుండాల ముఖేష్‌రెడ్డి, విద్యుత్ నగర్ కాలనీ సొసైటీ డైరెక్టర్ రామచంద్రారెడ్డిలు డిమాండ్ చేశారు. శనివారం కాలనీలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముఖేష్‌రెడ్డి, రామచంద్రారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏ మున్సిపాలిటీలో పెంచని విధంగా మున్సిపల్ అధికారులు పన్నులను పెంచారని ఆందోళన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న మున్సిపాలిటీలో తక్కువగా పన్నులు వసూలు చేస్తుంటే ఇక్కడేమో ప్రజలపై భారం పడేలా నడ్డి విరిగేలా పన్నులను పెంచడం సరికాదని హితువు పలికారు. పన్నులను ఎందుకు ఎలా పెంచారో చెప్పలేని స్థితిలో మున్సిపల్ కమీషనర్ ఉన్నారని విచారం వ్యక్తం చేశారరు. కాలనీలో పదవీ విరమణ పొందిన కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని పెంచిన పన్నులను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధల ప్రకారం 5 శాతం పన్నులను పెంచాల్సి ఉండగా పదింతలు పెంచి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన పన్నులను అధికారులు తగ్గించకుంటే పెంచిన పన్నుల విషయమై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు అజీమ్, కార్యదర్శి ఎల్ మోహన్, తూర్పు శ్రీను, జోగయ్య, జనార్ధన్, కాలనీ వాసులు ఉన్నారు.

గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

-రాష్ట్ర ప్రభుత్వంపై టిపిసిసి నేత వై నరోత్తం ఫైర్

విలేఖరులతో మాట్లాడుతున్న టిపిసిసి నేత వై నరోత్తం

జహీరాబాద్, మే 20, ప్రభాతవార్త: గ్రామ పంచాయితీల పదవీ కాలం ముగియ వస్తున్నా పంచాయితీలను నిధులను విడుదల చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని టిపిసిసి నేత వై నరోత్తం ఆరోపించారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నరోత్తం మాట్లాడుతూ గ్రామ పంచాయితీలకు ప్రభుత్వం నుంచి ఎస్ఎఫ్‌సి, కేంద్ర ప్రభుత్వం నుంచి 15 ఫైనాన్స్, లోకల్ ట్యాక్స్‌లు అన్ని కలిపి పంచాయితీలలో జమ చేయాల్సి ఉంటుందని, కాని నాలుగున్నర సంవత్సరాలు ఏ రోజు కూడా సరైన సమయానికి నిధులను జమ చేసిన దాఖలాలు లేవని విచారం వ్యక్తం చేశారు. గ్రామాల్లో క్రీడాప్రాంగణాలు, పారిశుద్ధ్యం, హరితహారం తదితర పనులు చేయాలని ఆదేశాలు జారీ చేయడమే కాని వాటికి సరపడా నిధులను మాత్రం మంజూరు చేయకుంటే ఆ పనులు ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ నిధులను నిలిపివేసి ఉన్న నిధులకు ఫ్రీజింగ్ పెట్టి ఆపేశారన్నారు. పంచాయితీలకు నిధులు విడుదల కాకపోవడంతో ఎందరో సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, ఆ హత్యలు ప్రభుత్వం చేసినట్లు కాదా అని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి నాగిశెట్టి, మండల కో-ఆప్షన్ సభ్యులు మైనోద్దిన్, మహ్మద్ యూసూఫ్, సుధాకర్, నబీ పాటిల్, సునీల్ కుమార్, షాహీద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

జహీరాబాద్, మే 20, ప్రభాతవార్త: 33 కెవి లైన్ మరమ్మత్తుల కారణంలో ఈ నెల 21వ తారీఖున పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏడిఈ కె మదుసూదన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జహీరాబాద్ పట్టణంతో పాటు అల్గోల్, దిడ్గి, కొత్తూర్(బి), రంజోల్, హుగ్గెళ్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఆయా గ్రామాల ప్రజలు విద్యుత్ సరఫరాను మధ్యాహ్నం నుంచి కొనసాగుతుందని వివరించారు.

మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

కొండపాక, మే 20, ప్రభాతవార్త : కుకునూర్‌పల్లి మండల కేంద్రంలో కురుమల అరాధ్య దైవమైన బీరప్ప దేవాలయ నిర్మాణానికి కృషి చేయాలని మంత్రి హరీస్‌రావుకు గతంలో విన్నవించగా దేవాదాయశాఖ అధికారులతో మాట్లాడి అలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అదేశాలు జారి చేశారు. అలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి హరీష్‌రావును శనివారం రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్, మాజీ సర్పంచ్ శివ ఐలం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలయ పనులను వెంటనే ప్రారంభించేలా చూడాలని మంత్రి దేవాదాయశాఖ కమి షన్‌కు సూచించారు. నిధుల మంజూరుతో కురుమ సంఘం అధ్యక్షులు పెద్దోళ్ల మల్లయ్య, బోడపట్ల మల్లయ్య, బోడపట్ల ఐలయ్య తదితరులు మంత్రికి కృతజ్ఞత లు తెలిపారు. మాజీ సర్పంచ్ బాలబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

అభివృద్ధి పనులకు భూమి పూజ

కొండపాక, మే 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని వెలికట్ట గ్రామంలో రెండు కుల సంఘాల భవనాలకు రూ.37 లక్షల నిధులు సిఎ కెసిఆర్, మంత్రి హరీష్‌రావులు మంజూరు చేశారు. దీంతో శనివారం సర్పంచ్ అమ్ముల రమేష్‌బాబు అధ్వర్యంలో యాదవ సంఘం భవనానికి రూ.18 లక్షలు, అలాగే రజక సంఘం భవనానికి రూ. 18 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడంతో భవనాల నిర్మాణాల కోసం భూమి పూజ చేశారు. ఆర్బిఎస్ కో-ఆర్డినేటర్ రాగల దుర్గయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్‌యాదవ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు చింతల సాయిబాబాలు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందాన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గత ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి ఒరగబెట్టిందేమిలేదన్నారు. కార్యక్రమంలో బూర్గుల సురేందర్, దేశిరెడ్డి నరేందర్‌రెడ్డి, గొట్టె ఐలయ్య, పెరుగు అంజనేయులు, కొడెల మల్లేశం, పెరుగు స్వామి, యాదగిరి, నర్సింలు, ప్రవీణ్, రమేష్, పురుషోత్తం, పంజా నవీన్‌చ చిక్కుడు భాను, ఇస్మాయిల్, ఎఈ తిరుపతిరెడ్డి, కాంట్రాక్టర్ కలిముద్దీన్ పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు చెక్కులు అందించిన ఎమ్మెల్యే రసమయి

బెజ్జంకి, మే 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన 124 సర్వే నంబరులో ఇండస్ట్రీయల్ డెవలఫ్‌మెంట్ కారిడర్ ఏర్పాటు కోసం భూమిని అందజేసిన రైతులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో దాచారం గ్రామానికి చెందిన 45 మంది భూ నిర్వాసితులకు రూ. 9 కోట్ల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అభివృద్ధిలో రైతులు భాగస్వామ్యం అవడం చాలా గొప్ప విషయమన్నారు. రానున్న రోజుల్లో ఉపాధి కల్పనలో దాచారం గ్రామం ముందుటుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు లింగాల నిర్మల, పాకాల మహిపాల్‌రెడ్డి, పెంటమీది శ్రీనివాస్, కచ్చు రాజయ్య, కొలిపాక రాజు, లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి,శేఖర్‌బాబు, బోనగిరి శ్రీనివాస్, దీటి బాలనర్సు, దీటి రాజు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి

తుల్జారాంను సన్మానిస్తున్న కంబాలపల్లి గ్రామస్తులు

శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో తుల్జారాం పూజలు

సదాశివపేట, మే 20, ప్రభాతవార్త: మండలంలోని కంబాలపల్లి గ్రామంలోని అతిపురాతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని జిటిఆర్ కన్స్‌ట్రక్షన్ అధినేత తుల్జారాం దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పెద్దగొల్ల మల్లేశం కోరిక మేరకు ఆలయ ఆవరణలో షాబాద్ బండలు అమర్చేందుకు విరాళం అందించాలని సూచించగా స్పందించిన తుల్జారం 1 లక్ష రూపాయలను అందిస్తానని హామి చేశారు. ఆలయంలో ఆలయ అర్చకులు లక్ష్మణ్ వేద మంత్రాలు వల్లిస్తుండగా తుల్జారాం దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజారి లక్ష్మన్ తుల్జారాం దంపతులకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ నిర్వాహకులు తుల్జారాం దంపతులును శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దగొల్ల శ్రీహరి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, నిజాంపూర్ మాజీ సర్పంచ్ కరుణాకర్, మాజీ కౌన్సిలర్ మల్లేశం, యువత నాయకులు సత్యనారాయణ యాదవ్, తులసీరామ్, నల్ల ఆంజనేయులు గౌడ్, చీమలదరి సుభాష్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా గోనే సాల్మన్‌రాజ్‌కు అవకాశం ఇవ్వాలి

ఖేడ్ నియోజకవర్గ ఫాస్టర్ల అసోసియేషన్ కమిటీ

సమావేశంలో మాట్లాడుతున్న ఫాస్టర్లు

నారాయణఖేడ్, మే 20 ప్రభాతవార్త: త్వరలో జరగనున్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవికి బిఆర్ఎస్,సీనియర్ క్రైస్తవ నాయకులు, తెలంగాణ యూనైటేడ్ క్రిస్టియన్స్ అండ్ ఫాస్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సాల్మన్ రాజ్‌కు ఎమ్మెల్సీ పదవి అవకాశం కల్పించాలని తెలంగాణ క్రిస్టియన్ అండ్ ఫాస్టర్స్ఆసోసియేషన్ నారాయణఖేడ్ నియోజకవర్గ ఫాస్టర్లు శనివారం సమావేశం నిర్వహించారు. నారాయణఖేడ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్రైస్తవ కమ్యూనిటీకి అన్ని విధాలుగా సహయ సహకారాలు అందిస్తూ ప్రజల మధ్య ఉండే నాయకుడని వారన్నారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఫాస్టర్ల తరపున వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు రె.వ. భాబురావు,ఉపాధ్యక్షులు బోయజు, సెక్రటరీ ఎం.సామేల్, కంగ్టి మండల అధ్యక్షులు కుమార్‌రాజ్, మనూరు మండల అధ్యక్షులు ఎస్.ప్రకాష్,నాగల్‌గిద్దా మండల అధ్యక్షులు వై.మోషే, సిర్గాపూర్ మండల అధ్యక్షులు జీవన్, కల్హేర్ మండల అధ్యక్షులు గంగాధర్, తదితరులు ఉన్నారు.

సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం అభినందనీయం

మాట్లాడుతున్న రహీమ్, పండరి

నారాయణఖేడ్,మే 20 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన సచివాలయానికి అంబేద్కర్ పేరును నామకరణం చేయడం ఎంతో అభినందనీ యమని అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు రహీమ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.పండరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధనక్షులు భీమసేనలు అన్నారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ అంబేద్కర్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత దేశంలో ప్రజలందరూ గర్వపడే విధంగా నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు సీఎం కేసీఆ ర్‌కు, ర్రాష్ట్ర ప్రభుత్వానికి వారు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను చక్కదిద్ది రాష్ట్రంలో అందరికీ సమావన విద్య అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బస్వరాజ్ , నర్సింలు, తదితరులు ఉన్నారు.

కారముంగిలో మమాలింగరాయ విగ్రహ ప్రతిష్టాపన

మహాలింగరాయ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న భక్తుల దృశ్యం

నాగల్‌గిద్ద, మే 20, ప్రభాతవార్త: మండల పరిధిలోని కారముంగి గ్రామంలో శనివారం బీరప్పతో పాటు మహాలింగరాయ విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలను పురష్కరించుకుని పూజా కార్యక్రమాలతో పాటు మహిళలు బోనాలతో ఉరేగింపుగా ఆలయానికి చేరుకుని స్వామి వారికి నివేదించారు. కార్యక్రమంలో శంకర్ భవతి మహారాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు గుండేరావుపాటిల్, అనిల్ పాటిల్, కుర్మ సంఘం నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై గడప గడపలో ప్రచారం చేయాలి

-ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

ఆత్మయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

చౌటకూరు, మే 20, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి గడప గపడలో ప్రచారం చేయాల్సిన అవసరం ప్రతి కార్యకర్తలపై ఉందని అందోల్ ఎమ్మెల్యే చింటి క్రాంతి కిరణ్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి అన్నారు. శనివారం చౌటకూరులో బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి చేరుకుంటున్న నాయకులు దప్పుచప్పుళ్ల మద్య తీన్మార్ స్టెప్పులతో చిందులేశారు. కార్యక్రమానికి ముందుగా అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే చింటి క్రాంతి కిరణ్, జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రతి ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని బిఆర్ఎస్ శ్రేణులకు సూచించారు భారత దేశంలో మరే రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో కొనసాగేలా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చర్యలు తీసుకున్నారని, విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిపక్ష నాయకులు మాటలకు ధీటైన సమాదానాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమం అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి వారు భోజనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, ఎంపిపి అధ్యక్షుల చైతన్య భాస్కర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు చౌకంపల్లి శివకుమార్, చౌటకూరు మైనార్టీ అధ్యక్షులు ఖలీల్, ఉపాధ్యక్షులు కజిన్, నాయకులు జైపాల్‌రెడ్డి, పల్లె సంజీవయ్య, మాసన్‌పల్లి నారాయణ, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటిసి సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పెళ్లి కాలేదని యువకుడి ఆత్మహత్య

దౌల్తాబాద్, మే 20 (ప్రభాత వార్త)ః
పెళ్లి కాలేదనే బెంగతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దౌల్తాబాద్ మండలంలో జరిగింది. ఎస్సై రమేశ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు...దౌల్తాబాద్‌కు చెందిన మాలేకాడి విజయ్‌కుమార్ (26) కొన్ని రోజుల నుంచి పెళ్లి కాలేదనే బెంగతో మద్యానికి బానిసై తిరుగుతూ ఉండేవాడు. పెళ్లి విషయంలో ఇంట్లో తరచూ కుటుంబ సభ్యులతో గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో తనకు ఎందుకు పెళ్లి చేయడం లేదని మనస్థాపానికి గురై శనివారం చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్ఆర్ఆర్‌ను ప్రారంభించిన కార్పోరేటర్

రామచంద్రాపురం, మే 20, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం సౌజన్యంతో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ (రీసైకిల్ రియూస్ రెడ్యూస్) కార్యక్రమాన్

సిఎం సహాయనిధి పేదల పాలిట వరం

బాధితులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

కొత్తూర్, మే 20, ప్రభాతవార్త :
నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. కొత్తూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అందజేశారు. చెక్కులు పొందిన వారిలో కొడిచెర్లకు చెందిన నేనావత్ రామ్‌సింగ్ నాయక్ రూ.31వేలు, కొర్ర సుజత రూ.12 వేలు, కొడిచెర్ల తండాకు కొర్ర గోన్యనాయక్ రూ.24వేలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన విలువగల చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....పేదరికంలో ఉండి, ఆనారోగ్యం, ప్రమాదాల బారిన పడి వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వంఅన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుదన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, లింగంనాయక్, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ య్యయాదవ్, మాజీ మండల అధ్యక్షులు పెంటనోళ్ల యాదగిరి, సర్పంచుల సంఘం అధ్యక్షులు సంతోష్ నాయక్, ఎస్టీసెల్ అధ్యక్షులు బిచ్యనాయక్, దేశాల జైపాల్, దేశాల రమేష్, ఉపసర్పంచ్ అమృతమోహన్‌నాయక్, జంగయ్యయాదవ్, వార్డు సభ్యులు వెంకటయ్యనాయక్, గోపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

కరపత్రాలు విడుదల చేసిన అఖిలపక్ష నాయకులు

కరపత్రాలు విడుదల చేస్తున్న అఖిలపక్ష నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, మే 20,(ప్రభాతవార్త):
జిల్లెడు చౌదరిగూడ మండలంలో శనివారం అఖిలపక్షం నాయకులు లక్ష్మీ దేవిపల్లి ప్రాజెక్టు ఏర్పాటు కోసం చేపట్టిన మహాధర్న కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22వ తేది రోజు అఖిలపక్షం ఆద్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలోని ఎంపడిఓ కార్యాలయం ఆవరణలో చేపట్టనున్న మహాధర్నను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాధర్నలో మండలంలోని అన్ని గ్రామాల్లో గల ఆయా పార్టీల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, డిఎస్‌పి రాష్ట్ర కమిటి సభ్యుడు బిక్షపతి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య, డిఎస్‌పి మండల అధ్యక్షుడు శ్రీను, శివకుమార్, జంగయ్య, భాస్కర్, రవికుమార్, రామకృష్ణ, దీక్షిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిని సద్వినియోగం చేసుకోండి

కూలీలతో మాట్లాడుతున్న టెక్నికల్ అసిస్టేంట్ వినోద్‌కుమార్

జిల్లెడు చౌదరిగూడ, మే 20,(ప్రభాతవార్త):
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అర్హులైనవారందరు సద్వినియోగం చేసుకోవాలని టెక్నికల్ అసిస్టేంట్ వినోద్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ జాబ్‌కార్డు కలిగివున్న ప్రతి ఒక్కరు పనులకు రావాలని అన్నారు. ప్రభుత్వం గ్రామంలో గల పేద కూలీలకు సంవత్సరంలో వంద రోజుల పనులు కల్పిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, రైతులు ఉన్నారు.

అంబలి కేంద్రాలకు విశిష్ట స్పందన

కొత్తూర్, మే 20, ప్రభాతవార్త :
పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు వేసవిలో సల్వదనాన్ని ఇచ్చే అమృతపానం అంబలి కేంద్రాలన్ని ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేస్తూ తనకంటూ ముద్ర వేసుకుంటున్న బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి కొత్తూర్ పురపాలికతో పాటు కొత్తూర్ మండలంలోని కొడిచెర్లతండ, ఇను ర్మల్ నర్వతో పాటు గ్రామాల్లో నమొఅమృతపనం కార్యక్రమం అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రాలను శనివారం పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... వేసవిలో అంబలి కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజల నుంచి గత 42రోజులుగా విశిష్ట స్పందన అమృతపానం కార్యక్రమానికి లభిస్తుందన్నారు. మండే వేసవిలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో మోహన్ సింగ్‌నాయక్, సుధాకర్ అప్ప, మల్లేష్, మాణిక్యం, రమేష్, ఆనంద్, నర్సింగ్, గణేష్, ప్రశాంత్, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పునర్వినియోగం...తగ్గనున్న భూతాపం

-స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా కొత్తూర్‌లో ఆర్ ఆర్ ఆర్ విధానం అమలు

కొత్తూర్, మే 20, ప్రభాతవార్త :
ప్రచండ భానుడి సెగలకు ప్రపంచం అతలాకుతలం అవుతుంది. కోట్ల టన్నుల మేర వ్యర్థాలు పేరుకుపోవడమే భూతాపానికి కారణమని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ తెలిపారు. స్వచ్ఛసర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా కొత్తూర్ మున్సిపాలిటీ కేంద్రంలో రెడ్యూస్, రీయూస్, రీసైకిల్ వస్తు పునరవ్యవస్థీకరణ చర్య కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా ప్రజలు తమ ఇళ్లలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను మున్సిపల్ సిబ్బందికి అందజేయాలన్నారు. వీటిలో అవసరమైన వాటిని పేదలకు పంచడం లేదా ఆయా పరిశ్రమలకు పంపడం, రీసైకిల్ చేయడం వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు. మేరీ లైఫ్ మేరా పహర్ అనే ట్యాగ్ లైన్‌తో ఈకార్యక్రమాన్ని 10రోజుల పాటు నిర్వహించేందుకు సన్నాహాలు చేసినట్లు తెలిపారు. మొత్తం ఆరు ప్రాంతాల్లో వస్తు సేకరణ జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా తమ వస్తువులను అప్పగించి గ్లోబల్ వార్మింగ్ నివారణలో భాగస్వాములు కావాలని చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కమిషనర్ వీరేందర్, మేనేజర్ కుమార్, కౌన్సిలర్ ప్రసన్నలతయాదయ్య తదితరులు ఉన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

పిల్లలకు సందప కాదు... సామర్థ్యం ఇవ్వాలి

- హైకోర్టు రిటైర్డ్ జడ్జీ జస్టిస్ చంద్రకుమార్

షాద్‌నగర్, మే 20, (ప్రభాతవార్త) :
నేటి సమాజంలో పిల్లలకు సంపద కాదు... వారు ఎంచుకునే రంగంలో రాణించడానికి తగిన సామర్థ్యం సాధించేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని హైకోర్టు రిటైర్డ్ జడ్జీ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలో గత 15 రోజులుగా జనవిజ్ఞాన ఆధ్వర్యంలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉచిత సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారు. శనివారం సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైకోర్టు రిటైర్డ్ జడ్జీ జస్టిస్ చంద్రకుమార్ హాజరై విద్యార్థులకు పలు సూచనాలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ భవిష్యత్తును మార్చగలిగే శక్తి కేవలం యువతకే ఉందని, రాబోయే రోజుల్లో నేటి యువత అన్నిరంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా మూఢనమ్మకాలకు, జ్యోతిషాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. మన శక్తి సామర్థ్యాలను మనమే బేరిజు వేసుకొని, మనలోని ప్లస్ పాయింట్లను మరింత అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. అనుకున్న లక్ష్యంలో ఎలాంటి అనుమానాలు ఉన్నా అవసరమైతే అనుభవజ్ఞులైన గురువుల వద్ద వాటిని నివృత్తి చేసుకోవాలన్నారు. అభివృద్ధి చెందుతున్న మన దేశంలో ఇతర దేశాల కంటే ఇంకా మూఢనమ్మకాల ప్రభావం ఎక్కువగా ఉందని, వాటిని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్న నిర్మూలించలేకపోతున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా

మాట్లాడుతున్న హైకోర్టు రిటైర్డ్ జడ్జీ జస్టిస్ చంద్రకుమార్

పిల్లల పట్ల పరిసరాల ప్రభావం అధికంగా ఉంటుందని, ఇలాంటి సమయంలోనే వారు చేడు మార్గంలో పయాణించకుండా తల్లిదండ్రులు, గురువులు గ్రహించి మంచి మార్గంలోని గొప్పతనం చిన్నారులకు అర్థమయ్యే విధంగా సూచించాలని ఆయన తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులు రిటైర్డ్ జడ్జీ జస్టిస్ చంద్రకుమార్‌ను కొన్ని ప్రశ్నలు అడగంతో వాటికి ఆయన తనదైన శైలిలో వారికి చక్కగా వివరించి వారి అనుమానాలను నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సాయి బాబా, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, షాద్‌నగర్ డివిజన్ కార్యదర్శి యం.డి. రజాక్, కోశాధికారి నర్సింలు, జహంగీర్ సీనియర్ నాయకులు ప్రసాదరావు, విజ్ఞాన్ కళాశాల బాధ్యులు శర్మ, సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులకు మెలకువలు నేర్పిన రిసోర్స్ పర్సన్స్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఆర్ ఆర్ ఆర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, నార్సింగ్ ఏసీపీ

శంకర్‌పల్లి, మే 20. ప్రభాతవార్త :
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ప్రాంతాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ తెలిపారు. శనివారం స్థానిక మనీ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యాపారస్తులతో ప్రజల భద్రత, నేరాలను అరికట్టుట, ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.... మున్సిపల్ పరిధిలో నివాసించే ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఒకచోటే వేసి మున్సిపల్‌కు చెందిన చెత్త వాహనాలు వస్తే అందులో వేయాలన్నారు. ఈసందర్భంగా వార్డుల వారిగా ఏర్పాటు కానున్న ఆర్ ఆర్ ఆర్ సెంటర్‌ను చైర్‌పర్సన్ ప్రారంభించారు. నార్సింగ్ ఏసీపీ రమణగౌడ్ మాట్లాడుతూ.... శాంతి భద్రతలను ప్రజలు కాపాడాలన్నారు. సమాజంలో జరిగే నేరాలను అరికట్టడానికి ప్రజలు సహకరించాలన్నారు. వీధుల్లో,ప్రధాన రహదారులలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ భానూరు వెంకట్‌రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ జా ్ఞనేశ్వర్, కౌన్సిలర్ శ్రీనాథ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు వెంకట్‌రెడ్డి, నాయకులు పార్టీ బాలకృష్ణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

అఖిల భారత గౌడ సంఘం నియోజకవర్గ జెఏసి కన్వీనర్‌గా ప్రహ్లాద్ గౌడ్

తలకొండపల్లి మే20,ప్రభాతవార్త :
అఖిల భారత గౌడ సంఘం కల్వకుర్తి నియోజకవర్గ జేఏసి కన్వీనర్‌గా మాదాయపల్లికి చెందిన ఆయిల్ ప్రహ్లాద్ గౌడ్‌ను నియమిస్తున్నట్లు అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కురెళ్ల వేములయ్య గౌడ్,అఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు ముక్తాల కృష్ణ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్య గౌడ్ మాట్లాడుతూ...గౌడ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు గడిగ లింగం గౌడ్,కల్వకుర్తి నియోజకవర్గం యూత్ వైస్ ప్రెసిడెంట్ ముక్తాల చందు గౌడ్,కల్వకుర్తి నియోజకవర్గ గౌడ సంఘం నాయకులు జి.రవికుమార్ గౌడ్,శంకర్ గౌడ్,సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీరప్ప, మల్లన్న విగ్రహ ప్రతిష్ఠాపన

షాబాద్, మే 20. ప్రభాతవార్త :
మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో భీరప్ప, మల్లన్న, కామరాతి దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన, ధ్వజస్థంబ, బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు వేదపండితులు కార్యక్రమాలు చేయించారు. అనంతరం బోనాలతో బొడ్రాయి వద్దకు మహిళలు బయలుదేరారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతనరమేష్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

మున్సిపల్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

-గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

**మేడ్చల్, మే 20. ప్రభాతవార్త ఃఃః

సహకార బ్యాంకులతో రైతన్నలకు మేలు

-డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి

చౌడపూర్ మే20,ప్రభాతవార్త :

అన్ని రకాల బ్యాంకులతో పోటీపడుతూ సహకార బ్యాంకు వారి సేవలు రైతన్నలకు ఎంతో మేలు కలిగిస్తుందని డిసిసిబి చైర్మన్ మనోహన్ రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని చౌడపూర్,మందిపాల్ గ్రామాలలో సహకార సంఘం సభ్యులకు గోడ గడియారాలను పంపిణీ చేశారు.రైతులను ఉద్దేశించి డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ....సొసైటి బ్యాంకులను అంతగా ఆదరించని క్రమంలో,డిసిసిబి చైర్మన్గా మాధ్యతలు తీసుకున్న తర్వాత అన్ని సొసైటి బ్యాంకులలో కంప్యూటర్ సేవలను ప్రారంభించి,రైతన్నలకు మేలు కలిగించేలా,పారదర్శక సేవలను అందించాలనే ఉద్దేశంతో,రైతులకు అన్ని రకాల సేవలను సహకార బ్యాంకులో పొందుపరిచామని,నష్టాల్లో ఉన్న సొసైటి బ్యాంకులను మూడెళ్లలో రెట్టింపు లాభాలతో రైతులకు సేవలను అందిస్తూ,బ్యాంకు ఆదాయంలో పది శాతం ఖర్చును, తిరిగి రైతుల అభివృద్ధికి ఖర్చు పెడుతున్నామని మనోహర్ రెడ్డి తెలిపారు.అతిత్వరలో పేద రైతులకు అందుబాటులో మినీ ఫంక్షన్ హాలు సేవలను ప్రారంభిస్తామని అదేవిధంగా తిర్మలపూర్లో రైస్మిల్,గోదామును రైతన్నకు లబ్ధిపొందే విధంగా నిర్మిస్తున్నామని తెలిపారు.రైతు పండించిన ధాన్యాన్ని ,రైతులకు ఎలాంటి నష్టం లేకుండా సొసైటి ద్వారా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్,సొసైటి వైస్ చైర్మన్ నాగరాజు,మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,సొసైటి సీఈఓ బక్కారెడ్డి,ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు రామ్లాల్, మందిపాల్,ఎంపిటిసి శంకర్ ,అశోక్,శివకుమార్, నర్సింలు, యాదయ్య,మఠం రాజశేఖర్,జనార్ధన్ రెడ్డి,బంగ్రంపల్లి వెంకటేష్,రైతులు,సహకార బ్యాంకు సిబ్బంది,అలీంపాష, మురళీ, అజయ్,మల్లేష్,మారుతి,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రైతువేదిక ప్రారంభంలో జాప్యం తగదు

విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్,మే 20ప్రభాతవార్త

మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో 3 సంవత్సరాల క్రితం లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రైతు వేదిక ప్రారంభంలో జాప్యం చేయడం తగదని కాంగ్రెస్ నాయకులు టి. భీమయ్య,అంజిలప్ప,వెంకటయ్య,మదన్,మహిపాల్రెడ్డి,వెంకటేష్,రాజు తదితరులు అన్నారు.శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ... లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనంతో నిర్మించిన రైతువేదిక ప్రారంబానికి నోచుకోక పోవడంతో అసాంఘీక కార్యకలాపాలకు నిలయంగా మారిందని ఆరోపించారు.పంటల సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చిండంతో పాటు వ్యవసాయాధికారుల సలహాలు,సూచనలు అందించేందుకుగాను సమావేశాలు నిర్వహించుకునేందుకు అవసరపడే రైతువేదిక గత 3 సంత్సరాలుగా ప్రారంభానికి నోచుకోక పోవడంతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు తమ ప్రయివేట్ అవసరాల కోసం వాడుకుంటున్నారని ద్వజమెత్తారు.అన్ని హంగులతో నిర్మించిన రైతు వేదిక ప్రారంభంలో ఏర్పడుతున్న అడ్డంకులు ఏంటని వారు ప్రశ్నించారు.రైతు వేదిక ప్రారంభానికి నోచుకోక పోవడంపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇప్ప టికైనా సంభందిత అధికారులు స్పందించి రైతువేదికను ప్రారం భించాలని లేని పక్షంలో కాంగ్రేస్ పార్టీ పక్షాన ధర్నా కార్యక్ర మాన్ని చేపడుతామన్నారు.సమావేశంలో కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

-మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి

ప్రత్యేక పారిశుధ్య పనులను ప్రారంభించిన మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి

మేడ్చల్, మే 20. ప్రభాతవార్త ః

ప్రజలు రోడ్డుపైన చెత్త వేయకుండా పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి కోరారు. మున్సిపాలిటిలోని 3వ, 14వ వార్డుల్లో శనివారం ప్రత్యేక పారిశుధ్య పనులను స్థానిక కౌన్సిలర్లు దేవరాజ్, శ్రీనివాస్రెడ్డిలతో కలిసి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక పారిశుధ్య పనుల్లో భాగంగా మున్సిపల్ పరిధిలోని రోడ్ల పక్కన, కాలీ స్థలాల్లో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తా చెదారం, పిచ్చి మొక్కలు, నీటి నిల్వలు లేకుండా చేయనున్నామని తెలిపారు. వార్డుల వారిగా ఈ కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు చెత్తను ఆరు బయట వేయకుండా మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. అనంతరం 20 వ వార్డులో రెడ్యూస్, రీయూస్, రీ సైకిల్ (ఆర్ఆర్ఆర్) కేంద్రాన్ని ప్రారంభించారు. ఇండ్లలో నిరుపయోగంగా ఉన్న పాత వస్తువులైన దుస్తులు, పుస్తకాలు, చెక్క వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, తదితర వాటిని ఈ కేంద్రాల్లో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు, డీఈ విజయలక్ష్మీ, ఇంచార్జ్ ఆర్ఓ రాంచందర్, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, నాయకుడు నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ కళాశాలలో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

బషీరాబాద్,మే 20,ప్రభాతవార్త:

బషీరాబాద్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ (ఆదర్శ పాఠశాల),కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అల్తమాష్ జహంగీర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిసి.బిపిసి, సిఈసి,ఎంఈసి కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ నెల 25వ తేదిలోపు మీ సమీప ఆన్లైన్ సెంటర్ లలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సర్పంచ్కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

బషీరాబాద్,మే 20,ప్రభాతవార్త:

బషీరాబాద్ మండలం నీళ్లపల్లి గ్రామంలోని అన్ని వార్డులలో నూతన హైమస్ వీధి దీపాలను అమర్చినట్లు సర్పంచ్ సువర్ణ భర్త ముకుందు తెలిపారు.గ్రామంలో వీధి దీపాలు అమార్చటంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.తాండూర్ ఎమ్మెల్యే సహకారంతో వీధి దీపాలను ఏర్పాటు చేయటం జరిగిందాని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యేకు, సర్పంచ్కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల చేత తిట్లు తినడానికే గ్రామ సభ

- సర్పంచ్ వెంకటేశ్ గౌడ్

-20 నెలలుగా నిధులు మంజూరు లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన

-బీఆర్ఎస్లో ఉన్న సర్పంచ్ల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నట్లు ఉంది

ఘట్కేసర్ రూరల్, మే 20, ప్రభాతవార్త:

గ్రామస్తుల చేత తాము తిట్లు తినడానికే గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లయ్యిందని కొర్రెముల గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 నెలలుగా నిధులు లేక పంచాయతీలో చిన్నపాటి పనులు చేయలేక ఇటు ప్రజలకు జవాబు చెప్పలేక అటు బీఆర్ఎస్లో ఉన్న తాను పార్టీ పెద్దలకు చెప్పలేక సతమతమౌతున్నట్లు సర్పంచ్ గ్రామ సభలో అన్నారు. అధికార పార్టీలో ఉన్న సర్పంచ్ల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నట్లు ఉంది ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి తమదని సర్పంచ్ అన్నారు. ఘట్కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సభ సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. నిబంధనల ప్రకారం గ్రామ సభలు ఏర్పాటు చేయడం లేదని ఇటీవల గ్రామస్తులు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై గ్రామ సభకు విచ్చేసిన పలువురు ప్రశ్నించగా సర్పంచ్ తాను ఏమిచేయలేని స్థితిలో ఉన్నానని పంచాయతీలో నిధులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. త్వరలో తమ పంచాయతి నిధులు తమకే వస్తాయని, అంతేగాక పంచాయతీలకు ప్రత్యేక నిధులు ఇస్తామని మంత్రి చెప్పాడని గ్రామస్తులు అడిగిన అభివృద్ధి పనులకు త్వరలో మోక్షం లభిస్తుందని గ్రామస్తులకు సమాధాన మిచ్చారు. గ్రామ సభకు తమకు సమాచారం ఇవ్వకుండానే గ్రామ సభ నిర్వహించడం, అందులో పంచాయతీ సభ్యులు పాల్గొనపోయిన తమ సంతకాలను పోర్జరీ చేస్తున్నారని పంచాయతీ సభ్యురాలు కోళ్ల ఈశ్వరీ కార్యదర్శిని ప్రశ్నించారు. గత

కొర్రెముల గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్

మార్చి 20 వ తేదిన నిర్వహించినట్టు చెబుతున్న గ్రామసభకు పంచాయతీలోని ఆరుగురు వార్డు సభ్యులకు ఎజెండా పంపకుండా గ్రామ సభ నిర్వహించడంలో గల అంతర్యమేమిటని వార్డు సభ్యుడు యేరుకల దుర్గారాజు గౌడ్ ప్రశ్నించారు. పాలకవర్గ సభ్యులకు సమాచారం, ఎజెండా ఇవ్వకుండానే సభలు, సమావేశాలు ఏర్పాటు చేయడం ఏమిటని గ్రామసభలో ప్రశ్నించారు. గ్రామ కార్యదర్శి పంచాయతీ విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని గ్రామస్తులు ప్రశ్నించారు. ఎదైనా సమాచారం కొరకు కార్యదర్శిని ఫోన్ కాల్ చేస్తే ఎత్తడం లేదని గ్రామస్తులు పేర్కొనగా ఫోన్ లిఫ్టు చేయాలని ఎక్కడ తమ విధుల్లో లేదని తాను ఫోన్ లిఫ్టు చేయనని గ్రామ సభలో గ్రామస్తులకు ఘాటుగా సమాధానమిచ్చారు. పంచాయతీలో పాలన ఆస్తవస్యంగా మారిందని మాజీ సర్పంచ్ బైనగారి నాగరాజు, కాంగ్రెస్ నాయకుడు పల్లె బాబురావులు అన్నారు. గ్రామంలో పలు సమస్యలపై ప్రశ్నించగా నిధుల కొరతతోనే అభివృద్ధి పనులు చేపట్టడం లేదని సర్పంచ్ వివరణ ఇచ్చారు. హైదరాబాద్ మేట్రో వాటర్ వర్క్స్ వారు ఇంటింటికీ సక్రమంగా తాగునీటిని సరఫరా చేయకున్నా నీటి బిల్లులను చెల్లించాలని ఫోన్ మేసెజ్లు పెట్టడం, నోటీస్లు ఇవ్వడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. తాగునీరు సరఫరా చేసిన తర్వాతనే నీటి బిల్లులు వసూలు చేస్తారని ఈ విషయమై ఎలాంటి ఆందోళన చెందవద్దని సర్పంచ్ అన్నారు. గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఎంపీటీసీ సభ్యురాలు బొడ్డు వినోద, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, కార్యదర్శి కవిత, మాజీ సర్పంచ్ బైనగారి నాగరాజు, వార్డుసభ్యులు యెరుకల దుర్గారాజు గౌడ్, పర్నాటి బాబు, కోళ్ల ఈశ్వరీ, నాయకులు బొడ్డు నాగార్జున, పల్లె బాబురావు, కోళ్ల యాదగిరి, నగేశ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్నీ సంచుల కొరత

-ఆందోళన వ్యక్తం చేస్తున్న ఆయా గ్రామాల రైతులు

పెద్దేముల్, మే 20, ప్రభాతవార్త:

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్నీ సంచుల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, మన్సాన్పల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్నీ సంచుల కొరతతో మంబాపూర్, రుక్మాపూర్, దుగ్గాపూర్,ఖానాపూర్ తదితర గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరి కోత కోసి పది రోజుల గడుస్తున్న గన్నీ సంచుల లేక రైతులు అల్లాడుతున్నారు. ఒక వైపు వరుణుడి భయం, మరో వైపు గన్నీ సంచుల కొరతతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టు మిట్టాడుతున్నారు. కల్లాల వద్ద కొందరు, కొనుగోలు కేంద్రాల వద్ద మరి కొందరు ధాన్యం కుప్పలుగా పోసి గన్ని సంచుల కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతవరకు సరఫరా చేసిన గన్ని సంచులలో సగం వరకు చిరిగి చిరాకులై ధాన్యం నేలపాలు కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గన్నీ సంచుల కావాలనిశనివారం మంబాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు బోయిని నారాయణ, హకీంప్యాట అంజిలప్ప, ద్యావరి అంజిలరెడ్డి, కుర్వ రాములు,హకీంపేట దస్థప్ప, ఉప్పరి శేఖర్,కుర్వ శ్రీశైలం,బల్ల ఆశప్ప తదితరులు ఆందోళన వ్యక్తంచేసారు.సంచులు లేకపోవడంతో రాత్రంతా పొలాల వద్ద, కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేసారు.

చిరిగిన గన్ని సంచులను చూపుతున్న రైతులు

రైతుల వద్ద చివరి గింజ వరకు ప్రభుత్వం కోనుగోలు చేస్తామని చెప్పిన, కొందరి సిబ్బంది నిర్లక్షం వల్ల రైతులు ఇబ్బందుల పాలవుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. గన్నీ సంచులు ఇవ్వకుంటే పెద్దఎత్తున ధర్నా చేపట్టి ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరించారు. ఇట్టి విషయమై తహసిల్దార్ విద్యాసాగర్రెడ్డిని వివరణ కోరగా 24 గంటల్లో గన్నీ సంచులు సరఫరా అయ్యేటట్లు చూస్తామని హామి ఇచ్చారు.

సబ్సీడీపై ఎరువులు, విత్తనాలు పొందాలి : ఏఓ

ఘట్కేసర్ రైతుసేవాసహకార సంఘంలో ఉన్న ఎరువులు, విత్తనాలు

ఘట్కేసర్, మే 20, ప్రభాతవార్త:

ఘట్కేసర్ రైతు సేవా సహకార సంఘంలో సబ్సీడీపై ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎంఏ.బాసిత్ తెలిపారు. సొసైటీలో పచ్చిరొట్ట ఎరువులు, జనుము, జీలుగ విత్తనాలు 65 శాతం సబ్సీడీపై ఇస్తారని ఆయన పేర్కొన్నారు. జనుము విత్తనాలు 49 కిలోల బస్తా రూ.1,225లు, జీలుగ విత్తనాలు 30 కిలోల బస్తా రూ.842లు రైతులు చెల్లించి పొందాలన్నారు. పచ్చిరొట్ట విత్తనాలు పొందడానికి రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ఎదు లాబాద్ రైతు వేదికలో అధికారిని సంప్రదించాలని ఆయన సూచించారు. పచ్చిరొట్ట విత్తనాలు వినియోగించడం ద్వారా భూసార, నేత భౌతిక స్థితి మెరుగు పడుతుందని నేలలో పోషక విలువలు పెరుగుతాయని తెలిపారు. రసాయన ఎరువుల వాడకం తగ్గించడానికి అవకా శం ఉంటుందన్నారు. రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగ ం చేసుకొని సబ్సీడీపై ఎరువులు, విత్తనాలు పొందాలని ఏఓ బాసిత్ కోరారు.

111 జివో రద్దుతో శంషాబాద్ దశ మారనుంది : పారేపల్లి

శంషాబాద్ మే20,ప్రభాతవార్త :

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

84 గ్రామాలపై ఉన్న త్రిబుల్ వన్ జీవో ఆంక్షలు తొలగిస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం ద్వారా శంషాబాద్ దశ మారనున్నదని మున్సిపల్ 11వ.వార్డు కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న శుభవార్త రాష్ట్ర మంత్రివర్గం ప్రకటించడం ద్వారా రైతులు ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారని పేర్కొన్నారు.హైదరాబాద్ నగరం చూట్టు అన్ని ప్రాంతాలు అభివృద్ధి దశలో ఉన్నప్పటికి శంషాబాద్ ప్రాంతం మాత్రం త్రిబుల్ వన్ జీవో కారణంగా వెనుకబడి ఉన్నదని అన్నారు.ఇంత కాలానికి ఈ జీవోను రద్దు చేయడంతో ప్రజలు ఎంతో సంతోషంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్కు కృతజ్ఞతలు తెలుపుతున్నారని వివరించారు.ఇకపై శంషాబాద్కు మహర్దశ రానున్నదని ఈ ప్రాంత ప్రజలు ఆర్థిక జీవన విధానంలో ఎన్నో మార్పులు చోటు చేసుకోబోతున్నాయని పారేపల్లి లావణ్య శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్యదర్శి రాచమల్ల సురేష్ కుమార్,మండల జాగృతి కన్వీనర్ కొండా పరమేష్ గౌడ్,తొండుపల్లి బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండ సుదర్శన్ గౌడ్,దొడ్డ పెంటయ్య,స్థానిక నాయకులు అశోక్ ఇంజమూరి రాజు,కే.సురేష్ నాగరాజు,చంటి ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్ద గొల్లపల్లి హనుమాన్ దేవాలయం అష్టమ వార్షికోత్సవ వేడుకలు

శంషాబాద్ మే20,ప్రభాతవార్త :

శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని పెద్ద గొల్లపల్లి హనుమాన్ దేవాలయం అష్టమ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.మూడు రోజుల పాటు జరిగే వేడుకల్లో భాగంగా స్థానిక మాజీ సర్పంచ్ సిద్దులు దంపతులు శనివారం గణపతి పూజ పుణ్యాహవాచనం గోపూజ రక్షాబంధనం దీక్ష ధారణ అఖండ దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు.యాగశాల ప్రవేశం అగ్ని ప్రతిష్ట మండప దేవత హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, మే 20, ప్రభాతవార్త:

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కోర్సులలో 2023-24 విద్యాసంవత్సరానికి గా ను కళాశాలలో చేరేందుకు విద్యార్థిని, విద్యార్థుల నుండి దరఖాసుల్లు ఆహ్వానిస్తున్నట్లు వికారాబాద్ ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ నరేంద్ర బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపా రు. అర్హత కలిగిన అభ్యర్థులందరూ ఆన్ లైన్లో ఈనెల 17 ండి జూన్ 10 వరకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒరిజినల్ సర్టిఫికెట్ల ం సైతం స్కాన్ చేసి వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగల పదవ తరగతి, ఎనిమిదవ తరగతిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9441430963,9177472488, 855 586 5421 ఫోన్ నెంబర్ల ం సంప్రదించాలని ఆయన తెలిపారు.

బస్తీ దవాఖానాల ఏర్పాటు పనులను పర్యవేక్షించిన చైర్పర్సన్దీపిక నర్సింహరెడ్డి

బస్తీ దవఖానా ఏర్పాటు పనులను పర్యవేక్షించిన మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి

మేడ్చల్, మే 20. ప్రభాతవార్త ః

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 9, 18వ వార్డుల్లో ఏర్పాటు చేయనున్న బస్తీ దవాఖానాల పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి, కమిషనర్ త్రిల్లేశ్వర్రావులు పరిశీలించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులో అందించాలని ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఈ బస్తీ దవాఖానాలను త్వరలోనె మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ విజయలక్ష్మీ, నాయకుడు నర్సింహరెడ్డి, రాఘవేందర్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

డి.ఇఐ.ఇడి, డిపిఎస్ఇ ప్రవేశ పరీక్షల దరఖాస్తు గడువు పొడిగింపు

-జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి

-24వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి మే 20, ప్రభాతవార్త

విద్యా సంవత్సరం 2023-2025కు గాను ప్రభుత్వ డైట్, ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ ఎలిమెంటరీ టీచర్ ఎడ్యుకేషన్ సంస్థలలో డిప్లోమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డిఇఐఇడి), తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం, అదే విధంగ డిప్లోమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్ (డిపిఎ స్ఇ) ఒక ఇంగ్లీష్ మీడియం మాత్రమే ప్రవేశం పొందగోరు అభ్యర్థులు ప్రవేశానికి అర్హత పరీక్ష ఆన్లైన్ పరీక్ష ద్వారా టిఎస్ డిఇఇ సెట్- 2023 జూన్ 1వ తేదీన ప్రవేశ పరీక్ష జరుగుతుందని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి పేర్కొన్నారు. ఆ పరీక్షలకు ధరఖా స్తులు చేసుకోవాల్సిన అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం వెబ్సైట్లో, లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలన్నారు. ఈ నెల 24వ తేదీ వరకు ధరఖాస్తుదారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవటానికి గడువును ప్రభుత్వం పొడిగించిందని ఆమె వివరించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

శామీర్పేట, మే 20, ప్రభాతవార్త

లాల్గడిమలక్పేట్ గ్రామ పరిధిలోని దర్గ వెనకాల కొంత దూరంలోని చెట్లల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడిఉన్నట్లు సమాచారం అందినట్లు పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం 10గంటల సమ యంలో శామీర్పేట మండలంలోని లాల్గడిమలక్పేట్ దర్గ వద్ద చెట్లల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెంది ఉన్నట్లు స్థానిక విఆర్ఎలు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. శామీర్పేట పోలీసు ల కథనం ప్రకారం లాల్గడిమలక్పేట్లోని దర్గా వెనకాల కొంత దూరంలో చోట్లల్లో గుర్తు తెలియని మృతదేహం పడిఉన్నట్లు స్థానిక విఆర్ఎలు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతిచెందిన గుర్తు తెలియని వ్యక్తి సుమారు (45) వయసు కల్గి ఉన్నట్లు, నలుపు రంగు లో ఉంటారని, మృతుడు గోధుమ కలర్ షర్టు, నల్లప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు. అనుమానస్పద స్థితిలో మరణించి ఉన్నట్లు విఆర్ ఎలు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. శామీర్పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ముదిరాజ్ భవన నిర్మాణం కోసం సమావేశం

-తాలుక ముదిరాజ్ సంఘం నాయకులు

సమావేశంలో పాల్గొన్న ముదిరాజ్ నాయకులు

బొంరాస్పేట్,మే20,ప్రభాతవార్త ః

బొంరాస్పేట్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామం సమీపంలో ఉన్న పారమేశ్వర స్వామీ దేవాలయం అవరణలో శనివారం నాడు తాలుక అధ్యక్షులు నర్సిములు,బొంరాస్పేట్ అధ్యక్షులు తిరుపతయ్య,దౌల్తాబాద్ జడ్పిటీసి కోట్ల మహిపాల్ అధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ తాలుక కేంద్రంలో ముదిరాజ్ భవన నిర్మాణం కోసం భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం కోసం బొంరాస్పేట్,కొడంగల్,దౌల్తాబాద్ మండలాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి తాలుక కేంద్రంలో ముదిరాజ్లకు 1 ఎకరం 17 గుంటల భూమిని భవన నిర్మాణం కోసం కేటాయించడం జరిగిందన్నారు.అలాగే ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డి,ఎమ్మెల్సీ బండప్రకాష్ భవన నిర్మాణం కోసం 1 కోటి 10 లక్షల రూపాయాల నిధులను కేటాయించడం జరిగిందన్నారు.అందుచేత భవన నిర్మాణం భూమిపూజ కార్యక్రమం నిర్వహన గురించి చర్చించడం జరిగిందని,ఈ నిధులతో ముదిరాజ్ భవన నిర్మాణం చేయడం జరుతుందని వారు తెలిపారు.అందుచేత కొడంగల్ నియోజకవర్గంలో మూడు మండలాలకు చెందిన ముదిరాజ్లు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతంచేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తాలుక,మండల కమిటీ సభ్యులు బాబయ్య నాయుడు,కృష్ణయ్య,అనంతయ్య,అంజిలయ్య,వెంకటయ్య,బాల్రాజ్,సత్యం, వివిధ గ్రామాలఅధ్యక్షులు,ముదిరాజ్లు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో జనుము,జీలుగ విత్తనాలు

-మండల వ్యవసాయ అధికారి పద్మావతి

బొంరాస్పేట్,మే20,ప్రభాతవార్త ః రైతులకు రాష్ట్రప్రభుత్వం రాయితీపై జనుములు,జీలుగ విత్తనాలు రైతుసేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి పద్మావతి తెలిపారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ తుంకిమెట్ల,బొంరాస్పేట్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవాకేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని అన్నారు.జనుములు, జీలుగను రైతులు ఉపయోగించడం వలన భూమి సారవంతం పెరిగి దిగుబడులు పెరుగుతాయన్నారు.జనుములు 40 కిలోల బస్తా ధర 1225 రూపాయలు,జీలుగ 30 కిలోల బస్తా ధర 843 రూపాయలను రైతులు చెల్లించాలని అన్నారు.రైతులు వారి పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్కార్డు జీరాక్స్లను తీసుకువచ్చి జనుము,జీలుగ బస్తాలను తీసుకోవాలన్నారు.

కార్పొరేట్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వికారాబాద్, మే 20, ప్రభాతవార్త:

కార్పోరేట్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరమునకు గా ం ఇంటర్మీడియట్ లో ఉచిత విద్యనభ్యసించుటకు ప్రవేశాలకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి మల్లేశం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు ఈ నెల 22 ండి జూన్,03వ తే